# 33

# నలుగురు రాజులు, ఒకే జీవిత చరిత్ర

## యూదారాజులైన యెహోయాహాజు, యెహోయాకీము, యెహోయాకీను మరియు సిద్కియా

## (2 రాజులు 23:31-24:20)

యూదా చివరి నలుగురు రాజులు – యోహోయాహాజు,[1] యెహోయాకీము, యెహోయాకీను మరియు సిద్కియా[2] – అనేక విషయాలు సామాన్యంగా కలిగియున్నారు. అందరూ, ఐగుప్తునకో లేక బబులనుకో అంటే అన్యదేశాలకు ఉపయుక్తమైన వారుగా ఉన్నారు. అంతేగాక, వారందరూ యోషీయా నుండి వచ్చిన వారు; ముగ్గురు అతని కుమారులు, ఒకరు అతని మనమడు. వారి కథలు వ్యత్యాసమైనప్పటికి, వారందరు ఎదో ఒక దానిలో సామాన్యంగా ఉన్నారు: 2 రాజులు గ్రంథకర్త వీరందరి జీవితాలను ఒకే విధమైన వాక్యాలతో సంక్షేపించాడు:

> ఇతడు [యెహోయహాజు] తన పితరులు చేసిన దంతటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను (23:32).
>
> ఇతడును [యెహోయాకీము] తన పితరులు చర్యలన్నిటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను (23:37).
>
> అతడు [యెహోయాకీను] తన తండ్రి చేసిన దానంతటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను (24:9).
>
> యెహోయాకీము యొక్క చర్య అంతటి చొప్పున [సిద్కియా] యెహోవా దృష్టికి చెడునడత నడిచెను (24:19).

వారి "తండ్రులు" నడిచినట్లు చెడునడత నడిచారని యెహోయాహాజు మరియు యెహోయాకీమును గురించి చెప్పబడినది; కాని యెహోయాకీను తన "తండ్రి" చేసినట్లు చెడుతనము చేశాడు, మరియు సిద్కియా "యెహోయాకీము" చేసినట్లు చేశాడని చెప్పబడినది. యెహోయాకీము పరిపాలనలో, దాని చేత చెడునడత కొలవబడునట్లు అతడొక క్రొత్త ప్రమాణమయ్యాడు.

ఒకే జీవిత కథలో ఉన్నవారు ఈ నలుగురు రాజులు! వారందరూ "యెహోవా దృష్టికి చెడునడత నడిచారు," వారి గురించి 2 రాజులు ఏమి చెబుతుందో ఆలోచన చేద్దాము.

### యెహోయాహాజు, మూడు నెలల రాజు

యూదా నలుగురు రాజులలో మొదటివాడు యెహోయాహాజు, ఇతడు "షల్లూము"[3] అని కూడ పిలువబడ్డాడు. ఇతడు యోషీయా కుమారుడు, మరియు యుద్ధములో యోషీయా

చంపబడినప్పుడు, "దేశపు జనులు ... యెహోయహాజును తీసుకొని ... అతని తండ్రికి మారుగా అతనిని రాజుగా నుంచిరి" (2 రాజులు 23:30). అతడు పెద్ద కుమారుడు (జీవించి ఉన్న వారిలో) కానప్పటికి, ప్రజలు యెహోయాహాజును రాజును చేశారన్న వాస్తవం గుర్తింప తగినది. యెహోయాకీములో వారు చూడని కొన్ని రాజ లక్షణాలను ప్రజలు ఇతనిలో చూచారు. అతడు రాజైనప్పుడు ఇరవైమూడు సంవత్సరమలవాడు, మరియు అతడు ఫరోనెకో ద్వారా స్థానభ్రష్టుడు చేయబడి ఐగుప్తునకు కొనిపోబడకముందు మూడు సంవత్సరాలు పరిపాలించాడు (2 రాజులు 23:31, 33).

## యెహోయాకీము, ఫరో ద్వారా నియమించబడిన రాజు

యెహోయాకీము, ఇతని అసలు పేరు "ఎల్యాకీము" మరియు ఇతడు యోషీయాకు మరొక కుమారుడు, క్రీ.పూ. 609లో, ఇరవై ఐదు సంవత్సరాల వయసప్పుడు ఫరోనెకో ద్వారా రాజుగా నియమించబడ్డాడు. ఇతని పాలనా కాలములో, బబులోను ఐగుప్తును జయించింది, యెహోయాకీము బబులోనుకు పన్నుకట్టు రాజయ్యాడు. అతడు బబులోను నాయకులకు ఎదురు తిరిగాడు, వారతని రాజుగా తీసివేశారు మరియు అతడు పదకొండు సంవత్సరములు పాలించిన తరువాత క్రీ.పూ. 598లో మరణించాడు.

## యెహోయాకీను, ఖైదు అయిన రాజు

యెహోయాకీను, ఇతడు యెహోయాకీము కుమారుడు మరియు "యెకొన్యా," "కొన్యా" అని కూడ తెలియబడ్డాడు. ఇతడు పద్దెనిమిది సంవత్సరముల వయసప్పుడు అతని తండ్రి మరణించిన తరువాత రాజయ్యాడు.[4] క్రీ.పూ. 598–597 మధ్య ఇతడు కేవలం మూడు నెలలు పరిపాలించిన తరువాత, అతడు బబులోను చెరకు తీసుకొని పోబడాడు, అతడు ఖైదిగా ముప్పైఅయిదు సంవత్సరములు జీవించాడు.[5] యెహోయాకీను తరువాత సిద్కియా వచ్చినప్పటికి, అతని తరువాత వచ్చిన వానికంటె ఎక్కువ కాలం జీవించుట వలన ఇతడు చివరి యూదా రాజుగా ఆలోచించబడ్డాడు. హెర్బర్ట్ లోక్‌యార్ ఇలా వ్రాశాడు,

> యెహోయాకీను [లేక యెకొన్యా] సంతానములో ఎవడును దావీదు సింహాసనమందు కూర్చుండడు అని యిర్మీయా ప్రవచించాడు. సింహాసనానికి వచ్చే"పిల్లలు" లేకుండానే అతడు మరణించాడు. అతని ఏడుగురు కుమారులలో ఒకడు కూడ అతని తరువాత రాజు కాలేదు (I దినవృత్తాంతములు 3:17, 18). అతనిలో రాజదండము యూదాలోనుండి తొలిగెను ... రాజుల వృత్తాంతముల గ్రంథాలను కాపాడే శాస్త్రులు, యెహోయాకీనను అతని వరుసలో చివరి వాడగా పేర్కోన్నారు.[6]

## సిద్కియా, రాజులలో చివరి వాడు

సిద్కియా, అతని అసలు పేరు "మత్తన్యా," ఇతడు యోషీయాకు[7] మరొక కుమారుడు మరియు యెహోయాకీమునకు బాబాయి అవుతాడు. క్రీ.పూ. 597లో అతడు ఇరవై ఒక్క సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు, బబులోను రాజైన నెబుకద్నెజరు చేత ఇతడు రాజుగా చేయబడ్డాడు. అతడు పదకొండు సంవత్సరాలు పరిపాలించిన తరువాత బబులోను ప్రభువులైన వారికి విరోధంగా తిరుగబడ్డాడు (2 రాజులు 25:18, 20). దేవుని నామమును

బట్టి తనచేత ప్రమాణము చేయించిన నెబుకద్నెజరు రాజు మీద అతడు తిరుగుబాటు చేసెను (2 దినవృత్తాంతములు 36:13), అలాగే బబులోనుకు లొంగిపోమ్మని యిర్మీయా చేసిన హెచ్చరికకు బదులుగా అతడు తిరుగుబాటు చేశాడు (యిర్మీయా 27; 28). అతడు ప్రమాణము భంగము చేసినందుకు యెహెజ్కేలు అతనిని నిందించాడు (యెహెజ్కేలు 17:11–21). అతని తిరుగుబాటు యొక్క ఫలితం, క్రీ.పూ. 586లో, బబులోనువారు యూదాపై దండెత్తి, మందిరమును పాడుచేసి, ప్రజలను చెర తీసుకొని పోయారు. తరువాత సిద్కియా చెరపట్టబడ్డాడు, మరియు అతని కన్నుల యెదుట అతని కుమారులను వధించారు, అతనిని గ్రుడ్డివాడిని చేసి బబులోనులో చెరలో ఉంచారు.[8]

*వారి పాపముల యొక్క ఫలితము.* ఈ నలుగురు రాజుల తప్పుడు పనుల ఫలితం, దేశం మొత్తం చెడుగా మారిపోయింది. వారు దేవుని కోపాన్ని రేపారు, దేవుడు వారిని తన సముఖమునుండి తోలివేశాడు (2 రాజులు 24:20); ప్రజలను బబులోను చెరకు తీసుకొని పోవుటకు ఆయన అనుమతించాడు.

*వారు "యెహోవా దృష్టికి చెడుతనము జరిగించారు."* ఎంత విచారకరమైన జీవిత చరిత్ర! మనం మరణించినప్పుడు ఎవరైనా ఇలా చెప్పటం ఎంత భయంకరమైన సంగతి! కొద్దిపాటి ఇతర జీవిత చరిత్రలు లేఖనాలలో కనుగొంటాము: "హనోకు దేవునితో నడచిన తరువాత దేవుడతనిని తీసుకొనిపోయెను గనుక అతడు లేకపోయెను" (ఆదికాండము 5:24); "ఆసా తన పితరుడైన దావీదువలె యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుకొనెను" (1 రాజులు 15:11). క్రొత్త నిబంధనలో మనమీలా చదువుతాము, "ఇదిగో ఇతడు [నతానియేలు] నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదు!" (యోహాను 1:47). స్తెఫను, "పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై … కృపతోను బలముతోను నిండినవాడై …" అని క్లుప్తంగా వర్ణించబడ్డాడు (అపొస్తలుల కార్యములు 6:5–8), మరియు దేమేత్రిని గురించి మనకు తెలిసిందేమంటే, "దేమేత్రియు అందరివలనను సత్యమువలనను మంచి సాక్ష్యము పొందినవాడు" (3 యోహాను 12ఎ). నజరేయుడైన యేసును గురించి "ఆయన మేలు చేయుచు … సంచరించుచుండెను" (అపొస్తలుల కార్యములు 10:38), అని సాధరణంగా చెప్పబడినది.

నీ జీవితాన్ని గూర్చి ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ మాట ఎమైయుంటుంది? "అతడు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను" అని చెప్పబడుతుందా లేక "అతడు దేవునితో నడిచెను" అని చెప్పబడుతుందా? ప్రజలు నిన్ను జ్ఞాపకం చేసుకొనినప్పుడు, వారు నిన్ను గూర్చి "అతడు మేలు చేయుచు సంచరించెను" అని గాని లేక "యెహోవా దృష్టికి మేలైనది చేసెను" అని గాని చెప్పగలరా? నీవు జీవించియుండగానే, నీవు మరణించిన తరువాత నిన్ను గురించి ఏమి చెప్పుకోవాలో తీర్మానించుకునే శక్తి నీకు ఇక్కడే ఉంది!

---

సూచనలు

[1]మరో యెహోయహాజు ఇశ్రాయేలు రాజు. [2]యెహోయహాజు పదిహేడవ రాజు, క్రీ.పూ. సుమారు 609లో పరిపాలించాడు; పద్దెనిమిదవ రాజైన యెహోయాకీము, క్రీ.పూ. సుమారు 609–598 మధ్యలో; మందొమ్మిదవ రాజైన యెహోయాకీను క్రీ.పూ. సుమారు 598–597లో; చివరివాడు మరియు ఇరవైయవ రాజైన సిద్కియా క్రీ.పూ. సుమారు 597–586 వరకు పరిపాలించారు. [3]చూడు 2 రాజులు 23:30–34; 2 దినవృత్తాంతములు 36:1–4; యిర్మీయా 22:10–12. [4]2 దినవృత్తాంతములు 36:9,

10 ప్రకారము యెహోయాకీను పరిపాలించుట ప్రారంభించినప్పుడు ఎనిమిది సంవత్సారాల వాడు, అయితే 2 రాజులు 24:8 పద్దెనిమిది సంవత్సరాలని చెబుతుంది. 2 దినవృత్తాంతములలో చెప్పిన "ఎనిమిది సంవత్సారాలు" శాస్త్రులు అసలు చేతి ప్రతులనుండి ఎత్తి వ్రాస్తున్నప్పుడు జరిగిన పొరపాటుగా చెప్పబడినది. (R. D. Patterson and Hermann J. Austel, "1, 2 Chronicles," in *The Expositor's Bible Commentary*, vol. 4, *1 Kings-Job* [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1988], 561.) [5]ముప్పదియేడు సంవత్సరముల చివరిలో, యెహోయాకీను బబులోను రాజైన మెరదాకు ద్వారా విడిపింపబడి ప్రతి దిన బత్తెముతో (క్రీ.పూ. 562–560) గౌరవింపబడ్డాడు. మిగిలిన అతని జీవితమంతా రాజు బల్లపై భోజనము చేయుటకు అతడు ఆహ్వానింపబడ్డాడు. (చూడు 2 రాజులు 25:27–30; యిర్మీయా 52:31–34.) [6]Herbert Lockyer, *All the Kings and Queens of the Bible* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1961), 146. [7]1 దినవృత్తాంతములు 3:15 ప్రకారము యోషీయాకు నలుగురు కుమారులున్నారు. యోహానాను మొదటి కుమారుడుగా వ్రాయబడ్డాడు. అతని గురించి ఏమి చెప్పబడక పోవుటవలన అతడు యౌవనములోనే మరణించినట్లు అనుకొనబడినది. 2 రాజులు 23:31, 36; 24:18లో ఇవ్వబడిన వయస్సుల ప్రకారము, యోషీయాకు మిగిలిన ముగ్గురు కుమారులలో యెహోయాకీము పెద్దవాడు, యెహోయహాజు (షల్లూము) రెండవవాడు, మరియు సిద్కియా చిన్నవాడు. వారు 1 దినవృత్తాంతములు 3:15లో వేరు క్రమములో వ్రాయబడ్డారు. [8]"మొత్తం ఇరవై రెండు అధ్యాయాలు యూదా చివరి ఐదుగురు రాజుల అవలోకనం చేసి, వారి జీవితంలో అంతర్లీనమైన వాస్తవాలను వారి అంతమును నిశ్చయించాయి" అని డేటన్ కీసీ వ్రాశాడు ("The Kings of Judah in Review," in "Jeremiah, 3," *Truth for Today* [January 2001]: 41-44).